# అమ్మా భవానీ.. వెళ్లి రావమ్మా..!

- ఉమ్మడి జిల్లాకు ఆధ్యాత్మిక శోభ
- ఊరూరా కనకదుర్గ విగ్రహాల శోభాయాత్రలు
- మేళ తాళాల నడుమ నిమజ్జన మహోత్సవం


పెనుబల్లిలో..


అశ్వారావుపేట రూరల్‌లో..


కూసుమంచి రూరల్ పరిధిలో..


కూసుమంచిలో..


అశ్వారావుపేట పట్టణంలో..


బోనకల్లులో బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కోలాటం


అశ్వారావుపేట గ్రామీణ ప్రాంతంలో..


ఖమ్మం రూరల్ పరిధిలో..


బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అభ్యర్థిస్తున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

## ప్రజాసేవే పరమావధి

**ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు**

మణుగూరు టౌన్, అక్టోబర్ 25: పినపాక నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తన పరమావధి అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. బుధవారం ఆయన మణుగూరు పట్టణంలో నిర్వహించిన పాదయాత్ర నిర్వహించి పట్టణవాసులను ఓట్లు అభ్యర్థించారు. నియోజకవర్గానికి కోట్లాది రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో తీర్చిదిద్దానన్నారు. ప్రచారంలో జడ్పీటీసీ పోశం నర్సింహరావు, నాయకులు అడపా అప్పారావు, కుర్రి నాగేశ్వరరావు, యాదగిరి గౌడ్, నవీన్, వట్టం రాంబాబు, నూకరపు రమేశ్, వేముల లక్ష్మయ్య, బాబూజాన్, ముద్దంగుల కృష్ణ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌ది ప్రజాసంక్షేమ మ్యానిఫెస్టో

**సత్తుపల్లి ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సండ్ర**


బీఆర్ఎస్ అభ్యర్థి సండ్రకు స్వాగతం పలుకుతున్న పట్టణవాసులు

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 25: బీఆర్ఎస్‌ది ప్రజాసంక్షేమ మ్యానిఫెస్టో అని ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య అన్నారు. బుధవారం ఆయన సత్తుపల్లి పట్టణంలోని 6, 7, 8, 9, 18, 19, 20, 21, 22, 23 వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో సత్తుపల్లిలో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. ముస్లింల కోసం షాదీఖానా, రజకులకు చాకలి ఐలమ్మ భవన్, దళితులకు అంబేద్కర్ ఆడిటోరియం నిర్మిస్తున్నామన్నారు. పట్టణంలో సువిశాలమైన మునిసిపల్ భవన్ నిర్మించామన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రతి వ్యక్తికి 'కేసీఆర్ బీమా' వర్తింపజేస్తారన్నారు. గతంలో కేవలం రైతులకు మాత్రమే బీమా సౌకర్యం ఉండేదని, వచ్చే సంక్రాంతి నాటికి అందరికీ బీమా వర్తిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అంటూ ప్రచారంలో ప్రజలను మోసగిస్తున్నదన్నారు. కర్ణాటక ప్రభుత్వం ఉచిత విద్యుత్ అంటూ రైతులను మోసం చేసిందన్నారు. దీంతో అక్కడి రైతులు తన సరిహద్దు ప్రాంతాలకు వచ్చి కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దంటూ ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేసి కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. సత్తుపల్లి మరింత అభివృద్ధి సాధించాలన్నా, మున్ముందు సత్తుపల్లి జిల్లాగా ఏర్పడాలన్నా అది బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. ప్రచారంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మునిసిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మచైర్మన్ వనమా వాసు, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, చాంద్‌పాషా, మల్లూరు అంకమరాజు, అమరవరపు కృష్ణారావు, అమరవరపు విజయనిర్మల, పాషా, హనీషా, రఫీ, సూరంశెట్టి సురేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రఫీ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భట్టి విక్రమార్క ప్రజలకు చేసిన మేలు సున్నా

**బీఆర్ఎస్ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు**


కమల్‌రాజుకు స్వాగతం పలుకుతున్న మహిళలు

మధిర, అక్టోబర్ 25: మధిర నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే భట్టి విక్రమార్క చేసిన మేలు సున్నా అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు అన్నారు. బుధవారం ఆయన ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా నెమలి శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో తన ఎన్నికల ప్రచార వాహనానికి పూజలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ శ్రేణుల మోటార్‌సైకిల్ ర్యాలీతో కలిసి రామచంద్రాపురం వరకు చేరుకున్నారు. అనంతరం లింగాల ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో మధిరలో బీఆర్ఎస్ విజయం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ పాలనపై ప్రజల్లో మంచి విశ్వాసం ఉందన్నారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే భట్టి విక్రమార్కకు ప్రజాసంక్షేమం పట్టదన్నారు. ఎమ్మెల్యేగా గెలవకపోయినా లింగాల కమల్‌రాజు నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి, సంక్షే పథకాలను చేరవేయడంలో ముఖ్యపాత్ర పోషించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు బీఆర్ఎస్ పథకాలకు కాపీ అన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రావూరి శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, నాయకులు గుర్రం రామారావు, చిత్తారు నాగేశ్వరరావు, శీలం వెంకటరెడ్డి, కనుమూరి వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కటికల సత్యనారాయణరెడ్డి, కరివేద సుధాకర్, బిక్కి కృష్ణప్రసాద్, తాళ్లూరి హరీశ్, జిల్లేపల్లి బాబూరావు, అబ్బూరి రామన్, కోన నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు నరసింహారావు, బుచ్చయ్య, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## తుమ్మలవి అహంకారపూరిత వ్యాఖ్యలు

**ఎమ్మెల్సీ తాతా మధుసూదన్**


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మధు, చిత్రంలో ఎమ్మెల్యే కందాళ

ఖమ్మం, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : అభివృద్ధి కోసం పనిచేసిన అధికారులపై మాజీ మంత్రి తుమ్మల చేసిన అహంకార పూరిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, అధికారులను ప్రజలతో ఉరికిస్తా అని చేసిన వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనమని బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్లచెరువులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందాళతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీ మారిన నేతలు ఎక్కడి నుంచి పోటీ చేయాలో తేల్చుకోలేకపోతున్నారన్నారు. మాజీ మంత్రి తుమ్మల, మాజీ ఎంపీ పొంగులేటి బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడంతోపాటు పార్టీని దూషించడం సరి కాదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రాక ముందు అభివృద్ధిని అంచనా వేసుకోవాలని కోరారు. కరువుతో అల్లాడిన పాలేరును సస్యశ్యామలం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఏడాదిలో భక్తరామదాసు ప్రాజెక్టును పూర్తి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తుమ్మల బీఆర్ఎస్ పార్టీని విమర్శించడం, బలవంతంగా పార్టీలో చేర్చుకోవడం వంటివి వేస్తున్నారన్నారు. స్థానికంగా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించే వారిని ఎన్నుకోవాలని కోరారు. బీఆర్ఎస్ టికెట్ ఇవ్వకపోతే వెళ్లిన తర్వాత విమర్శలు చేయడం అర్థరహితమన్నారు. పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పాలేరులో వైఎస్ షర్మిల పోటీ చేస్తే.. షర్మిలకు, బీఆర్ఎస్‌కు మధ్యే పోటీ ఉంటుందని, మూడో స్థానంలో కాంగ్రెస్ ఉంటుందన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే కందాళ


సభాస్థలిని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

కూసుమంచి, అక్టోబర్ 25 : జీళ్లచెరువులో ఈనెల 27న జరుగనున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి జీళ్లచెర్వు సభా స్థలిని పరిశీలించి మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారని, వారంతా బీఆర్ఎస్‌కు పట్టం కడతారన్నారు. పాలేరు నియోజకవర్గానికి చెందిన దళితులందరికీ దళితబంధు అందించేందుకు కృషి చేస్తానన్నారు. తన పదవీ కాలంలోనే పాలేరుకు నర్సింగ్ కళాశాల, మత్స్య కళాశాల, జేఎన్టీయూ క్యాంపస్ మంజూరు కావడం ఆనందాన్నిచ్చిందన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ.. పాలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయ్యే విధంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. అనంతరం సభ ఏర్పాట్లపై అధికారులు, పోలీసులకు సూచనలిచ్చారు. పర్యటనలో డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రామసహాయం బాలకృష్ణారెడ్డి, వేముల వీరయ్య, బెల్లం వేణుగోపాల్, బాషబోయిన వీరన్న, ఉన్నం బ్రహ్మయ్య, రూరల్ జడ్పీటీసీ వరప్రసాద్ ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616